నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
06.
nipuna
Every Wednesday Free Supplement
10 జనవరి 2024
పేజీలు 8

**సఫీనా రికార్డు**

ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఇన్నోవేషన్ సమ్మిట్ ఫర్ ఎడ్యుకేషన్ (డబ్ల్యూఐఎస్ఈ-వైజ్) అవార్డు డిసెంబర్ 3న లభించింది. 'ఎడ్యుకేట్ గర్ల్స్'ను స్థాపించి చదువును మధ్యలోనే మానేసిన దాదాపు 14 లక్షల మంది భారత బాలికలు తిరిగి పాఠశాలలకు వెళ్లేలా చేసినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డును గెలుచుకున్న తొలి భారత మహిళగా ఆమె రికార్డు సృష్టించింది. దోహాలో జరిగిన 11వ డబ్ల్యూఐఎస్ఈ సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు కింద రూ.4 కోట్ల నగదు అందజేశారు.

# 'ఆధునిక భారతదేశంలో మతతత్వం' అనే గ్రంథాన్ని రచించినవారు?




**1. వేర్పాటువాద మతతత్వానికి ఉదాహరణ?**
1) నాగా ఉద్యమం
2) జార్ఖండ్ ఉద్యమం
3) ఖలిస్థాన్ ఉద్యమం
4) ద్రవిడ ఉద్యమం

**2. దేశంలో మతతత్వ నిర్మూలన కోసం 1961లో ఏర్పాటు చేసిన సంస్థ?**
1) జాతీయ ఐక్యత మండలి
2) జాతీయ సమగ్రత మండలి
3) జాతీయ కార్యాచరణ మండలి
4) జాతీయ పరిరక్షణ మండలి

**3. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదిక ప్రకారం దేశంలో మతపరమైన ఘర్షణలు ఎక్కువగా జరిగిన రాష్ట్రం?**
1) అసోం 2) మహారాష్ట్ర
3) గుజరాత్ 4) ఢిల్లీ

**4. రామజన్మ భూమి, బాబ్రీ మసీదు వివాదాన్ని అధ్యయనం చేయడానికి 1992లో ఏర్పాటు చేసిన కమిషన్?**
1) జస్టిస్ నానావతి కమిషన్
2) జస్టిస్ లిబర్‌హాన్ కమిషన్
3) జస్టిస్ షా కమిషన్
4) మదన్ మోహన్ కమిషన్

**5. ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త రామ్ అహుజా వివరణ ప్రకారం మతతత్వం కాని రూపం?**
1) మతపరమైన మతతత్వం
2) రాజకీయపరమైన మతతత్వం
3) సామాజికపరమైన మతతత్వం
4) ఆర్థికపరమైన మతతత్వం

**6. ముస్లింలకు మత ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లను కల్పించిన చట్టం?**
1) 1905 చట్టం 2) 1909 చట్టం
3) 1928 చట్టం 4) 1935 చట్టం

**7. మతపరమైన ఘర్షణలు, జరిగిన సంవత్సరాలను జతపర్చండి.**
ఎ. గోధ్రా అల్లర్లు 1. 1989
బి. సిక్కు అల్లర్లు 2. 1984
సి. కాందమల్ మత హింస 3. 2002
డి. భాగల్‌పూర్ మత అల్లర్లు 4. 2008
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-4, బి-1, సి-3, డి-2

**8. స్టేట్‌మెంట్స్**
ఎ. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని అనే స్వచ్ఛంద సంస్థ దేశంలో మతపరమైన ఘర్షణలను నిర్మూలించే లక్ష్యంతో వసుధైక కుటుంబం, సర్వధర్మ సంభవ అనే నినాదాన్ని ప్రచారం చేస్తుంది
బి. నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని సంస్థ ప్రతి సంవత్సరం నవంబర్ 19 నుంచి 25 వరకు క్వామి ఏక్తా వారాన్ని జరుపుకొంటుంది
సి. నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని సంస్థకు ప్రధాన మంత్రి చైర్‌పర్సన్‌గా ఉంటారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, బి, సి

**9. ఆధునిక భారతదేశంలో మతతత్వం అనే గ్రంథాన్ని రచించినవారు?**
1) బిపిన్ చంద్ర 2) అరుణ్ గోయల్
3) ఏకే బిష్ణోయ్ 4) ఎంటీ శ్రీనివాసన్

**10. భారతదేశంలో మతపరమైన ఘర్షణలను నివారించి లౌకిక ప్రజాస్వామ్యాన్ని నిర్మించే లక్ష్యంతో 2014లో రూపొందించిన బిల్లు?**
1) మతహింస (నివారణ, నియంత్రణ, బాధితుల పునరావాసం) బిల్లు
2) మత హింస (నిరోధక) బిల్లు
3) మత హింస (బాధితుల పునరావాసం) బిల్లు
4) మత హింస (నిరోధక, ప్రత్యామ్నాయ పరిష్కారం) బిల్లు

**11. స్టేట్‌మెంట్స్**
ఎ. భారతదేశంలో ప్రాంతీయతత్వ సమస్యను పరిష్కరించే లక్ష్యంతో సర్కారియా కమిషన్ సిఫారసుల మేరకు 1990లో అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేశారు
బి. దేశంలో ప్రాంతీయ అసమానతలను తగ్గించి అన్ని ప్రాంతాలను సమతుల్యతతో, సమగ్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంలో 1952లో నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**12. రాజ్యాంగంలోని నిబంధన 370 ప్రకారం జమ్మూకశ్మీర్‌కు కల్పించిన స్వయం ప్రతిపత్తిని తొలగించిన చట్టం?**
1) జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం- 2018
2) జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం- 2019
3) జమ్మూకశ్మీర్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చట్టం- 2019
4) జమ్మూకశ్మీర్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చట్టం- 2020

**13. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల పరిష్కారాలకు సంబంధించిన రాజ్యాంగ నిబంధన?**
1) 260 2) 261
3) 262 4) 263

**14. నదీ జలాల వివాదాల (పరిష్కార) చట్టాన్ని రూపొందించిన సంవత్సరం?**
1) 1954 2) 1955
3) 1956 4) 1957

**15. ఈశాన్య మండలి చట్టం-1971 ప్రకారం 1972లో ఏర్పాటు చేసిన ఈశాన్య ప్రాంతాల మండలి ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?**
1) షిల్లాంగ్ 2) ఈటానగర్
3) కొహిమా 4) ఐజ్వాల్

**16. గారోలాండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ఏ రాష్ట్రంలో జరుగుతుంది?**
1) మేఘాలయ 2) మణిపూర్
3) అసోం 4) నాగాలాండ్

**17. ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, తెలంగాణ ఆర్థికవేత్త సీహెచ్ హనుమంతరావు వివరణ ప్రకారం ఉప ప్రాంతీయ వాద ఉద్యమాలకు కారణం కానిది?**
1) రాజకీయ ఆధిపత్యం
2) పెట్టుబడుల్లో అసమానతలు
3) నిరుద్యోగం
4) మతపరమైన ఆధిపత్యం

**18. స్టేట్‌మెంట్స్**
ఎ. రాజకీయంగా ప్రాంతీయ వాదానికి రాష్ట్రం కేంద్ర బిందువు
బి. ప్రపంచ వ్యాప్తంగా ప్రాంతీయ వాదం ఒక మానసిక దృగ్విషయంగా కనిపిస్తుంది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**19. ద్రవిడనాడు ప్రత్యేక దేశాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కొనసాగిన ద్రవిడిస్థాన్ ఉద్యమంలోని ప్రధాన నినాదమైన 'పడక్కువాళ్ గిరదు: తెరక్కు తేయ్‌గిరదు' అర్థం?**
1) దక్షిణ భారతదేశం సామాజిక ఉద్యమానికి ప్రతిబింబం
2) దక్షిణ భారతదేశం సంపన్నమైతే ఉత్తర భారతదేశం క్షీణిస్తుంది
3) ఉత్తర భారతదేశం సంపన్నమైతే దక్షిణ భారతదేశం క్షీణిస్తుంది
4) ఉత్తర భారతదేశం దక్షిణ భారతదేశంలోకి రాజకీయంగా ప్రవేశించవద్దు

**20. భారత యూనియన్‌లో రాష్ట్రాలకు ఎక్కువ ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి, అధికారాల వికేంద్రీకరణను పరిశీలించడానికి ఏర్పాటు చేసిన కమిటీ?**
1) మహలనోబిస్ కమిటీ
2) రాజమన్నార్ కమిటీ
3) మొదలియార్ కమిటీ
4) తిరువాళ్వార్ కమిటీ

**21. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హై కమిషనర్ డిక్లరేషన్ ఆన్ ది ఎలిమినేషన్ ఆఫ్ వయొలెన్స్ ఎగైనెస్ట్ ఉమెన్ ను ఎప్పుడు రూపొందించారు?**
1) 1991 2) 1992
3) 1993 4) 1994

**22. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో నివేదిక 2021 ప్రకారం మహిళల అక్రమ రవాణాలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం?**
1) ఉత్తరపరదేశ్ 2) మహారాష్ట్ర
3) ఒడిశా 4) రాజస్థాన్

**23. మహ్మద్ అహ్మద్ ఖాన్ వర్సెస్ షాబానో బేగం, ఇతరుల కేసు ఏ అంశానికి సంబంధించింది?**
1) విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు భరణం చెల్లించాలని అలహాబాద్ హైకోర్టు తీర్పునిచ్చింది
2) వివాహిత ముస్లిం మహిళలకు భర్త ఆస్తి హక్కుపై సంపూర్ణ అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది
3) విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు భరణం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది
4) ముస్లిం బాలికల విద్యకు రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది

**24. భారతదేశంలో గృహ హింస నిరోధక చట్టం-2005 రూపొందడానికి నేపథ్యంగా ఉన్న అంశాలు?**
1) మాస్కో డిక్లరేషన్ 1995, బీజింగ్ డిక్లరేషన్ 2005
2) వియన్నా సమావేశం 1994, బీజింగ్ డిక్లరేషన్ 1995
3) వియన్నా సమావేశం 1999, కొలంబో సమావేశం 2005
4) వియన్నా సమావేశం 1994, ఢిల్లీ డిక్లరేషన్ 1995

**25. ఆంధ్రప్రదేశ్ దిశ చట్టం 2019 గా పేర్కొనే చట్టం పూర్తి పేరు?**
1) ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ చట్టం 2019
2) ఆంధ్రప్రదేశ్ సివిల్ చట్టం 2019
3) ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ సవరణ చట్టం- 2019
4) ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ ఎరాడికేషన్ సవరణ చట్టం- 2019

**26. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల రక్షణకు సంబంధించి రూపొందించిన దిశ యాప్ ద్వారా ఫిర్యాదు అందిన ఎంత సమయంలో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొంటారు?**
1) 10 నిమిషాలు 2) 20 నిమిషాలు
3) 30 నిమిషాలు 4) 40 నిమిషాలు

**27. 2014లో కులాంతర వివాహాలకు అనుమతించిన దేశంలో అతిపెద్ద ఖాప్ పంచాయతీ వ్యవస్థ?**
1) మరియన్ ఖాప్ పంచాయతీ వ్యవస్థ
2) లాడ్లీ ఖాప్ పంచాయతీ వ్యవస్థ
3) మైఖేల్‌జిత్ ఖాప్ పంచాయతీ వ్యవస్థ
4) సత్రోల్ ఖాప్ పంచాయతీ వ్యవస్థ

**28. స్టేట్‌మెంట్స్**
ఎ. నిర్భయ సంఘటన బాధ్యులను శిక్షించడం, మహిళల భద్రతపై తీసుకోవాల్సిన చర్యలను సూచించడానికి 2012లో ఉషా మెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేశారు
బి. మహిళలపై హింసను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను సమీక్షించి అవసరమైన మార్పులను సూచించడానికి 2012లో జస్టిస్ జేఎస్ వర్మ కమిటీని ఏర్పాటు చేశారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**29. మహిళలపై హింస నేపథ్యంలో 2015లో ఎన్ని కోట్ల రూపాయలతో నేర బాధితులకు కేంద్ర సహాయనిధిని ఏర్పాటు చేశారు?**
1) 50 2) 100 3) 150 4) 200

**30. బాల్య వివాహాలను నిర్మూలించే లక్ష్యంతో ఏ సంవత్సరంలో నిర్బంధ వివాహ నమోదు చట్టాన్ని రూపొందించారు?**
1) 2001 2) 2002
3) 2003 4) 2004

**31. బాలలు ఏ రూపంలో దుర్వినియోగానికి గురవుతున్నారు?**
1) సామాజికంగా 2) శారీరకంగా
3) శారీరకేతర 4) పైవన్నీ

**32. కేంద్ర నేర పరిశోధన సంస్థ 2021 నివేదిక ప్రకారం బాలలపై జరుగుతున్న నేరాల్లో మొదటి స్థానం?**
1) కిడ్నాప్‌నకు గురికావడం
2) పోక్సో నేరాలు
3) మానవ అక్రమ రవాణా
4) బాలకార్మిక వ్యవస్థ

**33. ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల కన్వెన్షన్‌ను ఎప్పుడు రూపొందించింది?**
1) 1989, సెప్టెంబర్ 20
2) 1989, అక్టోబర్ 20
3) 1989, నవంబర్ 20
4) 1990, సెప్టెంబర్ 20

**34. స్టేట్‌మెంట్స్**
ఎ. బాలల దుర్వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి రూపొందించిన బాలల హక్కుల కన్వెన్షన్‌పై భారతదేశం 1992, డిసెంబర్ 11న సంతకం చేసింది
బి. తెలంగాణలో నిమ్నకులాలకు చెందిన బాలికలు జోగిని వ్యవస్థ వల్ల అనేక విధాలుగా శారీరక, మానసిక హింసకు గురవుతున్నారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

**35. తరచుగా నేరాలకు పాల్పడుతున్న 18 ఏండ్ల లోపు బాలలను ఏమని పిలుస్తారు?**
1) బాల నేరస్థులు
2) బాలాపరాధులు
3) బాలమనులు 3) బాలక్షయస్థులు

**36. జిల్లా కేంద్రాల్లో జువైనల్ జస్టిస్ బోర్డులను చట్టబద్ధమైన సంస్థలుగా ఏర్పాటు చేయడానికి ఆధారమైన చట్టం?**
1) బాలల సంరక్షణ చట్టం- 2014
2) బాల న్యాయ చట్టం- 2015
3) బాల న్యాయ పరిరక్షణ చట్టం- 2016
4) బాలల హక్కుల పరిరక్షణ, పునరావాస చట్టం- 2017

**37. స్టేట్‌మెంట్స్**
ఎ. వెట్టిచాకిరీ బాధితుల పునరావాస పథకం 1978ను 2016లో సవరించి నూతన పునరావాస పథకాన్ని ప్రవేశ పెట్టారు
బి. వెట్టిచాకిరీ బాధితుల నూతన పునరావాస పథకం ప్రకారం వెట్టిచాకిరీ, లైంగిక దోపిడీ అక్రమ రవాణాకు గురై రక్షించబడిన, ట్రాన్స్‌జెండర్స్, మహిళలు, బాలలకు రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ మాత్రమే సరైనది
2) బి మాత్రమే సరైనది
3) ఎ సరైనది బి తప్పు
4) ఎ, బి సరైనవి

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-3, | 2-2, | 3-2, | 4-2, | 5-3, |
| 6-2, | 7-2, | 8-3, | 9-1, | 10-1, |
| 11-3, | 12-2, | 13-3, | 14-3, | 15-1, |
| 16-1, | 17-4, | 18-3, | 19-3, | 20-2, |
| 21-3, | 22-2, | 23-3, | 24-2, | 25-3, |
| 26-1, | 27-4, | 28-3, | 29-4, | 30-2, |
| 31-4, | 32-1, | 33-3, | 34-4, | 35-2, |
| 36-2, | 37-4 | | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827



మిగతా 7వ పేజీలో...